క్లుప్తంగా

మహిళలు సంఘటితంగా ఉద్యమించాలి

నెహ్రూసెంటర్: దేశంలో మహిళలపై జరుగుతున్న అణచివేతలు, దాడులకు వ్యతిరేకంగా మహిళలంతా సంఘటితంగా ఉద్యమించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ ఫాతిమా, పట్టణ అధ్యక్షురాలు ఎండీ అలీమా, తుమ్మనపల్లి లక్ష్మి, ఉమా, మంజుల పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ పూజలు



బయ్యారం: మండలంలోని కట్టుగూడెం గ్రామంలో బొడ్రాయి వేడుకలను పురస్కరించుకొని బుధవారం గ్రామస్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ దేవతలను ఊరేగించిన అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన వేడుకలు

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గ్రామంలోని ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ విగ్రహాలను ప్రతిష్ఠించారు. అదే విధంగా శివకోటేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన చేశారు.

మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ పూజలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి గ్రామంలో మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు బుధవారం వైభవంగా జరిగాయి. మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్ ఆలయానికి వెళ్లి మారెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, కంబాలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చీరిక ఉపేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈనెల వరకు 8వ తేదీ వరకు జరుగుతాయి. భక్తులు వేలాదిగా హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు నాయిని జగదీశ్వర్‌రెడ్డి, శ్రీ యోగనంద సేవాసమితి సభ్యులు తెలిపారు.

కేసీఆర్ పాలనలోనే వేతనాల పెంపు

మరిపెడ: సీఎం కేసీఆర్ పాలనలోనే జీపీ, మున్సిపాలిటీ సిబ్బందికి వేతనాలు పెంచడం జరిగిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ అన్నారు. మేడే సందర్భంగా సీఎం కేసీఆర్ మున్సిపాలిటీ సిబ్బందికి వేతనాలు పెంచడం గర్వించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరరవికుమార్, కమిషనర్ రాజు, సిబ్బంది కేలోతు శ్రీను, నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



పెద్దవంగర: ఎన్నో పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంలో తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్య రక్షణ లభిస్తుందని లక్ష్యం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ శంకర్ అన్నారు. సంస్థ సీఈఓ లత ఆధ్వర్యంలో నాబార్డ్ సాకారంతో మండలంలో పలు గ్రామాల్లో చిరుధాన్యాలపై శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. కాగా బుధవారం శిక్షణ పొందిన 45 మంది మహిళలను ఫీల్డ్ సందర్శన కోసం హైదరాబాద్‌లోని ఐఎంఆర్ వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సీసీ సుధాకర్ మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా లోపం



తొర్రూరు రూరల్: నాణ్యమైన సీసీ రోడ్లు వేయాలని మండలంలోని పోలెపెల్లి గ్రామానికి చెందిన ప్రజలు బుధవారం ఆందోళన చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్ల నిర్మాణంలో షాపులు, ఇతర కెమికల్స్ వినియోగిస్తూ సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నాణ్యతా లోపంతో సీసీరోడ్ల నిర్మాణాలను చేపడుతున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు.

విద్యుత్ భద్రతా వారోత్సవాలు

కురవి: విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ వినియోగదారులకు ఎన్‌పీడీసీఎల్ డీఈ విజయ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ భద్రతా-పొదుపు కార్యక్రమంలో భాగంగా అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏడీఈ రమేష్, ఈఈలు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

గూడూరు: విద్యుత్ భద్రతపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని విద్యుత్ శాఖ డీఈ పి.విజయ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విద్యుత్ భద్రతా వారోత్సవాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఈ కె. కవిత, ఏఈ బి.ప్రణీత్, అయోధ్యపురం ఏఈ అమ్ములు సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మంలకేంద్రలో గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు సూచనలు చేశారు. రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద కెపాసిటర్లు పరిశీలించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్శనాల సుస్మిత, విద్యుత్ శాఖ అధికారులు జహూర్‌పాషా, వేమన పాల్గొన్నారు.



కురవి: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యుత్ సిబ్బంది, అధికారులు



గూడూరు: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగులు



దంతాలపల్లిలో..

సచివాలయం అద్భుత నిర్మాణం

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

డోర్నకల్: దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించారని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ.. కేసీఆర్ ముందు చూపు, ఆలోచనా విధానం, మేధాశక్తికి సచివాలయ నిర్మాణం నిదర్శనమన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో పంటనష్టంపై అధికారులు సర్వేను సమగ్రంగా జరపాలని కోరారు. పంటనష్టంకు సంబంధించి రైతులకు ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, ఎంపీపీ ధరంసోత్ బాలునాయక్, మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గౌడలందరికీ 'గీతన్నబంధు' ఇవ్వాలి



మాట్లాడుతున్న ఎంవీ.రమణ

దంతాలపల్లి: రాష్ట్రంలో గీత కార్మికులందరికి గీతన్న బంధు ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ అన్నారు. మండలంలో గున్నెపల్లి, ఆగాపేట, నిదానపూరం, పెద్దముప్పారం, వేములపల్లి, దొనకొండ గ్రామాలలో అయా గ్రామాల గీత కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వమే గీత కార్మికులు గీసిన కల్లుకు మార్కెట్ ద్వారా డిమాండ్ కలిపించాలన్నారు. నీరా ప్రాజెక్టు హైదరాబాద్‌లోనే కాకుండా పలు నగరాలలో స్థాపించాలన్నారు. రూ.5వేల కోట్లతో గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం సలహాదారు గునుగంటి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న, మండల అధ్యక్షుడు గండి వెంకటనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు లింగన్న, అంతయ్య, మండల ప్రధాన కార్యదర్శి రామన్న పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

తొర్రూరు రూరల్: గుండెపోటుతో మృతి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు జాటోతు రాంకోటి కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని అమర్‌సింగ్‌ను సందర్శించిన మంత్రి ఎర్రబెల్లి జాటోతు రాంకోటి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ సోమేశ్వర్‌రావు, సర్పంచ్‌లు లింగన్న గౌడ్, సురేష్, ఎంపీటీసీ సుజాత పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న మంత్రి దయాకర్‌రావు

బొడ్రాయి వేడుకల తేదీలు ఖరారు

కురవి: మండల కేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కోసం గ్రామస్తులు ఏకగ్రీవంగా జూన్ 6, 7, 8 తేదీలను ఖరారు చేశారు. కురవి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నాయకులు, గ్రామస్తుల సమక్షంలో తేదీలను ప్రకటించారు. వేడుకల ఖర్చంతా భరిస్తానని సర్పంచ్ నూతక్కి పద్మ భర్త వార్డు సభ్యుడు నూతక్కి నర్సింహారావు తన వంతుగా రూ.2లక్షల విరాళంతో సరిపెట్టుకున్నారు. మాజీ శ్రీ వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్ అత్యధికంగా రూ.3లక్షల 16వేలను ప్రకటించారు. వీరితోపాటు మాజీ ఆలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్ రూ.1లక్షా 11వేలు, ఆలయ మాజీ ధర్మకర్త మేక నాగిరెడ్డి రూ.1లక్షా 16వేల విరాళంను ప్రకటించారు.

'కంటి వెలుగు' ప్రారంభం

మరిపెడ రూరల్: మండలంలోని పర్కజలతండా గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన వెలుగు శిబిరాన్ని నీలికుర్తి సర్పంచ్ గుడిపూడి శ్రీనివాస్‌రావుతో కలిసి పర్కజలతండా సర్పంచ్ బానోతు కమిలీలాలు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బానోతు కొండయ్య, ఎంపీటీలు భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగన్న, వస్రాం, మోతీలాల్, వెంకన్న, పాల్గొన్నారు.

అఖిల భారత సదస్సుకు నాయకులు

నెహ్రూసెంటర్: కమ్యూనిస్టు ప్రణాళిక రచించి 175 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 5వ తేదీన కలకత్తా మహానగరంలో జరుగనున్న అఖిల భారత సదస్సుకు బుధవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, రవి, ప్రభాకర్, వీరన్న, సూర్యం, సత్యం పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి



మరిపెడ: ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న జీపీ సిబ్బంది, కారోబార్లు

తొర్రూరు రూరల్: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది, కారోబార్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 5నుంచి చేపట్టనున్న సమ్మెను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకుడు గాదరబోయిన సంతోష్ కోరారు. పంచాయతీ కార్యదర్శికి సమ్మె నోటీసు బుధవారం అందించారు.. కార్యక్రమంలో సిబ్బంది యాకుబ్‌పాషా, బచ్చలి యాకయ్య, వెంకటసాయిలు, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ: జీపీ సిబ్బంది, కారోబార్లు సమ్మె నిర్వహించనున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు ఎస్‌కే జానీమీయా తెలిపారు. స్థానిక ఎంపీడీఓ ధన్‌సింగ్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అలువాల యాదగిరి, నరేష్, మహేష్, వేణు గోపాలచారి, వెంకన్న పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేసే వరకు సమ్మె ఆగదు

రెగ్యులరైజ్ చేసేంత వరకు సమ్మె విరమించేది లేదని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. జేపీఎస్‌లు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. దీక్షకు పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: సంఘీభావం తెలుపుతున్న జీపీ కార్మికులు



గార్ల: సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు



డోర్నకల్: సీఎం ఫ్లెక్సీతో జేపీఎస్‌ల దీక్ష

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెల్లికుదురు: రైతులు రక్తాన్ని నీరు చేసుకుని పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల్లో వర్షాల నుంచి తడవకుండా పట్టాలు అందించి ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు ఏఐకేఎంఎస్ తొర్రూర్ డివిజన్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో లింగన్న, బిక్షపతి, యాకూబు, నాగన్న, వెంకన్న, శ్రీను, సోమిరెడ్డి, బీమ్లా, నారాయణ, లక్ష్మి, బాలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు సూర్యం డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఎదుళ్లపల్లి, కొత్తపల్లి, పొగుళ్లపల్లి, నీలంపల్లి గ్రామాల్లో తడిసిన ధాన్యం కుప్పలు, దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు బూర్క వెంకటయ్య, యుగేందర్, జగ్గారావు, రాంచంద్రయ్య, సోమయ్య పాల్గొన్నారు.



కొత్తగూడ: ధాన్యం కుప్పలను పరిశీలిస్తున్న నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మహబూబాబాద్ రూరల్: కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎంపీటీసీ, ఎంపీఓ

మహబూబాబాద్ రూరల్: రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రెడ్యాల ఎంపీటీసీ చింతల లలిత, ఐకేపీ ఏపీఎం తిలక్ అన్నారు. డీఆర్డీఏ సెర్ప్ ఐకేపీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోలం రత్నం, ఐకేపీ సీసీ ధనుంజయ, ఏఈఓ శ్రీనివాస్, వీఓఏ రమేష్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

బయ్యారం: బయ్యారంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రంను మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఓ కుర్షీద్, తహసీల్దార్ రమేష్, ఏఓ రాంజీ, సొసైటీ అధ్యక్షులు మధుకర్‌రెడ్డి, డైరెక్టర్లు మల్లయ్య, నాగమణి, సీతారాంరెడ్డి, కె.శ్రీను, వి.శ్రీను, ఆర్‌ఎస్‌ఎస్ మండల కన్వీనర్ ఉప్పలయ్య, సీఈఓ సురేంద్రబాబు, ఏఈఓ సురేష్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం

కేసముద్రం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎస్‌సీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి పలువురు కార్మికులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు.

7న ప్రవేశ పరీక్ష

కురవి: ఈనెల 7వ తేదీన ఏకలవ్య గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని సీరోలు స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.చైతన్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

క్రైం కార్నర్..

ఇల్లు కూల్చివేతపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఎన్జీఓస్ కాలనీలో నివాసం ఉండే దేగల పుష్పలీలకు సంబంధించిన రేకుల ఇల్లు కూల్చివేసిన ఘటనలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తీగల సత్యనారాయణ కాలనీకి చెందిన అన్నంగి లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని టౌన్ ఎస్సై బైరు గోపి బుధవారం తెలిపారు. లక్ష్మీనారాయణతోపాటు మరికొంతమంది మంగళవారం అర్ధరాత్రి వచ్చి పుష్పలీల ఇల్లును కూల్చేశారు. వారు అసభ్యకర పదజాలంతో దూషిస్తూ ఆమెను చంపుతామని బెదిరించగా జరిగిన సంఘటనపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

బైక్, సైకిల్ ఢీ..
సైక్లిస్ట్‌కు తీవ్రగాయాలు

గార్ల: బైక్ సైకిల్‌ను ఢీకొట్టడంతో సైకిలిస్ట్ కాలు ఫ్యాక్చర్ కావడంతోపాటు తలకు తీవ్రగాయమైన సంఘటన బుధవారం రాత్రి తిర్లాపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. మర్రిగూడెం పంచాయతీ తిర్లాపురం గ్రామానికి చెందిన పూల్యా సైకిల్‌పై వెళ్తుండగా ఎదురుగా అతివేగంగా వస్తున్న బైక్ ఢీకొట్టడంతో కాలు విరగడంతోపాటు తలకు బలమైన గాయమైంది. క్షతగాత్రుడిని హుటాహుటిన గార్ల ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు సీహెచ్‌సీ డాక్టర్ మహిరాజ్ తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో పాడి గేదె మృతి

తొర్రూరు: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని సోమ్లా తండాకు చెందిన జాటోతు సంతోష్‌కు ఉన్న పాడి గేదె వ్యవసాయ క్షేత్రంలో మేస్తుండగా విద్యుత్ తీగకు తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందింది. పాడి గేదే విలువ రూ.40వేలు ఉంటుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు సంతోష్ ఆవేదన వ్యక్తం చేశాడు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద వీఓఏలు ఆందోళన చేసి వంటావార్పు నిర్వహించారు. సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించకపోవడం దారుణ మని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శోభారాణి, మౌనిక, సుధాకర్, కృష్ణవేణి, నెహ్రూ, శ్రీలత, మురళి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చెక్కు అందజేత

మరిపెడ: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తానంచర్ల గ్రామానికి చెందిన లబ్ధిదారుడు కొమ్ము జనార్దన్‌కు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కును ఎంపీపీ గుగులోతు అరుణ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తేజావత్ శారద, ఎంపీడీఓ కేలోతు ధన్‌సింగ్, భరత్, సేవ్యా, మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

డోర్నకల్: డోర్నకల్‌లో త్వరలో ఏర్పాటు చేయబోయే మూడు పీహెచ్‌సీ సబ్ సెంటర్ల కోసం అధికారులు స్థల పరిశీలన జరిపారు. డోర్నకల్-1, డోర్నకల్-2, డోర్నకల్-3 సబ్ సెంటర్ల భవనాల ఏర్పాటు కోసం ఒక్కో భవనానికి రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఆర్ఐ బానోత్, సర్వేయర్ వెంకన్న, టీఎస్ఎంఎస్ ఐడీసీ డీఈ మురళీకృష్ణ, పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ కనక దుర్గ, సీహెచ్‌ఓ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గార్ల: ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎంపీపీ ఎం. శివాజీచౌహాన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.రవీందర్, సర్పంచ్ భూక్యా శ్రీను, కొండల్‌రావు, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

మానుకోటకు తరలిన వీఓఏల

దంతాలపల్లి: మండల కేంద్రం నుంచి వీఓఏలు బుధవారం జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. సంఘం మండల అధ్యక్షుడు నిరంజన్ మాట్లాడుతూ.. దీక్ష చేస్తున్న వీఓఏలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు.

బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించాలి

నెహ్రూసెంటర్: ప్రపంచ మానవాళికి మార్గదర్శి, వివక్షలేని సమాజానికి తొలి పునాది వేసిన గౌతమ బుద్ధుని జయంతిని మే 5వ తేదీన ఘనంగా నిర్వహించుకోవాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ బుధవారం తెలిపాడు.

ఎమ్మెల్యే పరామర్శ..

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరామర్శించాడు. మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో నిర్వహించిన గుగులోతు లక్ష్మణ్ స్వయాన తన సొంత బావ అనారోగ్యంతో మృతి చెందగా నిర్వహించిన దశదిన కర్మకు హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, నాయకులు పాల్గొన్నారు.

6న విద్యార్థులకు శిక్షణ

గార్ల: గార్లలోని ఎంఈఓ కార్యాలయంలో ఈనెల 6న మండలంలోని అన్ని పాఠశాలల్లోని హెచ్‌ఎంలు, విద్యార్థులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఈఓ బి.పూల్‌చంద్ బుధవారం తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్పోకెన్ ఇంగ్లిష్, డ్రాయింగ్, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది

పెద్దవంగర: అకాల వర్షంతో కురిసిన వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొరిపల్లి, గ్రామంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాజుల శోభ, నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకన్న, రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు చేయించుకోవాలి

పెద్దవంగర : గ్రామంలో కంటి సమస్యలు ఉన్నవారు తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి కోరారు. మండలంలోని బావోజీ తండాలోని జీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తండా వాసులు కంటి పరీక్షలు చేయించుకొని మందులు పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, వైద్యాధికారి అనిల్, నరేష్, ఆనంద్, సిబ్బంది, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జేపీఎస్‌ల వినతి

బయ్యారం: ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని కోరుతూ సమ్మె నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గణేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కొండేటి కల్యాణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి రూ.6వేలు, నియోజకవర్గ కాంగ్రెస్ నేత మురళీనాయక్ రూ.6వేలు, సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న రూ.2వేలు, మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు చెరో రూ.వెయ్యి చొప్పున అందజేసినట్లు మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి తెలిపారు

మిషన్ భగీరథ నీరు లీకేజీ



కురవి: మండలంలోని నేరడ గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కావడంతో బుధవారం తాగునీరు వృథాగా ప్రవహించింది. తాగునీరు రోడ్డుపై ప్రవహించడంతో గ్రామస్తుల సమాచారం మేరకు భగీరథ నీటిని సరఫరా చేసే సిబ్బంది నీటి సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేశారు.

పరామర్శ..

కొత్తగూడ: ఆడుకుంటూ కంటికి దెబ్బ తగిలి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న బాలున్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క బుధవారం పరామర్శించారు. కొత్తగూడ మండలం సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆలూరి రాజు-శారద దంపతుల కుమారుడు యశ్వంత్ కన్నుకు ప్రమాదవశాత్తు దెబ్బతగిలింది.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం



కేసముద్రం: మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా నిర్వహించారు. సభకు ప్రధాన శాఖలకు చెందిన అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాకపోవడంపై ఎంపీపీ వోలం చంద్రమోహన్ అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవల తహసీల్దార్ ఫరిదొద్దిన్ గుండెపోటుతో మృతిచెందగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ రవీందర్‌రావు, వైస్‌ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, సర్పంచ్ గుగులోతు వెంకన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, సర్పంచులు, ఎంపీటీలు పాల్గొన్నారు.